janodaya

# జనోదయ

RNI No - APTEL/2022/81596

కరీంనగర్ బుధవారం11.03.2026 సంపుటి : 03 సంచిక : 95 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Wednesday 11.03.2026 Volume: 03 Issue 95 Pages 08 Cost 5/

## మడికొండలోని డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలి



6లో..




బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల భవిత వ్యం రేపటితో తేలిపోనుంది. వీరిద్దరిపై నమోదైన అనర్హత పిటిష న్లపై స్పీకర్ ప్రసాద్ కుమార్ తీర్పు వెలువరిం చనున్నారు. నేటి (బుధ వారం) ఉద యం 10 గంటలకు ఈ ఇద్దరి అన ర్హతపై ఆయన తీర్పును ప్రకటించనున్నారు.

## ఫిరాయింపులపై
# వేటు వేస్తారా?

### దానం,కడియంల భవితవ్యం తేలేది నేడే

### అనర్హత పిటిషన్లపై 10 గంటలకు స్పీకర్ తీర్పు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల భవిత వ్యం రేపటితో తేలిపోనుంది. వీరిద్దరిపై నమోదైన అనర్హత పిటిష న్లపై స్పీకర్ ప్రసాద్ కుమార్ తీర్పు వెలువరిం చనున్నారు. నేటి (బుధ వారం) ఉద యం 10 గంటలకు ఈ ఇద్దరి అన ర్హతపై ఆయన తీర్పును ప్రకటించను న్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలుపొందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై అనర్హత పిటి షన్లపై స్పీకర్ తీర్పు వెలువడాల్సి ఉంది. బుధవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ తీర్పును బట్టి దానం, కడియం వీరిద్దరి భవితవ్యం నిర్ణయం కానుంది. ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించిన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు పిటిషన్ వేశారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కారు గుర్తు తో పోటీచేసిన కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడాన్ని ప్రశ్నిస్తూ కుత్బు ల్లాపూర్ ఎమ్మెల్యే కేవీ వివేకానంద గౌడ్ అనర్హత పిటిషన్ ఫైల్ చేశారు. ఈ నెల 12వ తేదీన ఎమ్మెల్యే అనర్హత పిటిషనపై సుప్రీం కోర్టులో విచారణ జరుగనుంది.



## కుంభమేళా తరహాలో
# గోదావరి పుష్కరాలు

కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని 'గోదావరి పుష్కరాలు-2027' క్యాబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. 'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా... మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సబ్ కమిటీ తొలి సమావేశంలో సభ్యులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.



2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది..
2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాల నిర్వహణ
8 కోట్ల మంది తరలివస్తారని అంచనా
ప్రముఖ ఆలయాలను అనుసంధానిస్తూ పుష్కరాలకు 96 ప్రాంతాల ఎంపిక
'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా పనులు
ఈ నెల చివరినాటికి డీపీఆర్‌లు పూర్తి
పుష్కరాల క్యాబినెట్ సబ్‌కమిటీ తొలి సమావేశంలో వెల్లడించిన మంత్రులు

7లో..

# 13న రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. ఈ నెల 13న రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కాను న్నాయి. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ప్రతి ఏటా మూడు దఫాలుగా రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ ఏడాది మొత్తం రూ. 19వేల కోట్ల నిధులు విడుదల చేయనున్నారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం-కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి.



# రాష్ట్రంలో సర్‌కు సన్నాహాలు

**రెండు ఓట్లు ఉంటే ఒకటి రద్దు**

**12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో కనీసం ఒకటి చూపించాలి**

**ఇంటింటికీ రానున్న బీఎల్‌వోలు**

**వివరణ తీసుకున్నాకే పేరు తొలగింపు**

**హైదరాబాద్, మార్చి 10 :**

రాష్ట్రంలో ఓటరు జాబితాల ప్రత్యేక స మగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివి జన్- ఎస్ఐఆర్) ప్రక్రియను భారత ఎన్ని కల సంఘం చేపట్టనుండడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బిహార్‌లో తొలుత ప్ర యోగాత్మకంగా ఎస్ఐఆర్ చేపట్టగా రెం డో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించింది. ఏప్రిల్ నెలలో మూడో విడత కింద తెలంగాణతోపాటు మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత పాలిత ప్రాంతాల్లో చేపట్టేందుకు రంగం సిద్ధమ వుతోంది. నాలుగు నెలల వ్యవధిలో మొ త్తం ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపులతో సరిపెట్టకుండా ఓటరు జాబితాలను, ఆధా రాలను క్షుణ్ణంగా పరిశీలించడం 'సర్' ప్రత్యేకత. అనర్హుల (మరణించిన వారు, విదేశీయుల) పేర్లను తొలగించడంతో పాటు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నవతరం పేర్లను నమోదు చేసుకు నేందుకు దీని ద్వారా అవకాశం కలిగిం ది. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1000-1200 మంది ఓటర్లు ఉండేలా చూ'స్తా రు. ఇంటింటికి వెళ్లి వారి వివరాలను సేకరించేందుకు బూత్ లెవల్ అధికారు లు (బీఎల్ఓ) ఉంటారు.బీఎల్ఓ ఇంటిం టికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించడంతో పాటు వారి అర్హతను నిర్ణయించేందుకు తగిన పత్రాలను పరిశీలిస్తారు. తొలుత పేర్ల నమోదుకు సంబంధించి ఓటర్ల నుం చి ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకుంటారు. వాటి ఆధారంగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాలో లేని పేర్లు (మరణించిన వారు, శాశ్వతం



గా వలస వెళ్లిన వారు, డూప్లికేట్ ఓట్లు) వివరాలను ప్రత్యేకంగా ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉంచడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శిస్తారు. ముసాయి దాపై వచ్చే అభ్యంతరాలను ఈఆర్ఓ (ఎన్నికల నమోదు అధికారి) స్థాయి అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. విచా రణ అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఒకవేళ అధికారుల నిర్ణ యంపై సంతృప్తి చెందకపోతే జిల్లా కలెక్టర్, సీఈఓకు అప్పీలు చేసుకునే అవకాశం ఉంది.

## ఇంధన, గ్యాస్
# కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు

- ఎల్పీజీపై ఆందోళన వేళ.. కేంద్రం కీలక నిర్ణయం
- ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదు
- ప్రధాని మోదీ

**ఢిల్లీ:** ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు 25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపా యి.ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపో కలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్,



నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలి యం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తు న్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి.

జనోదయ



# పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలి

**○ఎల్కతుర్తిలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక**

**○రైతు వేదికలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సమీక్ష సమావేశం**



**జనోదయ, హనుమకొండ, మార్చి 10:**

హనుమకొండ జిల్లా,హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి సమీక్షా సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 ముఖ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు.ప్రతి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎల్కతుర్తి మండలంలో కాకతీయ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు.పోలీసు, రవాణా శాఖలు అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖలు గృహ నిర్మాణ శాఖలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన వారు గృహ ప్రవేశాలు నిర్వహించుకోవాలని ఇంకా పనులు కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణం వేగవంతం అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు. పోలీసు శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖలు పిల్లల భద్రత మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.వ్యవసాయ రెవెన్యూ సాగు నీటి, విద్యుత్ శాఖలు రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని విద్యాశాఖ పాఠశాలల్లో డ్రాప్ అవుట్ తగ్గించి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. యువజన క్రీడల శాఖ యువత కోసం క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. మహిళా సంక్షేమ శాఖ సెర్ప్ మెప్మా సంస్థలు మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. పర్యావరణం అటవీ శాఖలు కాలుష్య నియంత్రణ ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం వర్షాకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోర్లు మరమ్మతులు చేయించి అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని చెప్పారు. సర్పంచులు గ్రామీణ జలవనరుల శాఖ అధికారులు తాగునీటి వనరులను పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఎల్కతుర్తి మండలంలో నిర్వహించే ఆరోగ్య శిబిరాలపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్కరికీ ఆరోగ్య వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి,జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇక కట్టెలపొయ్యే శరణ్యమా?



**●కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలు తక్షణమే ఉపసంహరించుకోవాలి**

**●ఏఐసిటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ)**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, కరీమాబాద్ ఎస్బిఐ సెంటర్లో ఎంసిపిఐయు కరీమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏఐసిటీయు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సిలిండర్ ధర గృహ వినియోగదారులకు 60 రూపాయలు కమర్షియల్ వారికి 115 రూపాయలు పెంచడం జరిగింది. ఇప్పటికే పెరిగిన గ్యాస్ ధరల మూలంగా పేద ప్రజలు చిన్న చిన్న కొట్టు వ్యాపారస్తులు హోటల్ యజమానులు రోడ్డుమీద బండ్లల్లో ఇడ్లీ పూరీలు అమ్ముకునే చిన్న వ్యాపారస్తులు బ్రతకలేని స్థితిలో పొట్టకూటి కోసం జీవనం కొనసాగిస్తూ.. ఉంటే మరోసారి గ్యాస్ ధరలు పెరగడం మూలంగా గ్యాస్ మహిళలు కొనలేని స్థితిలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. ఇక కట్టెలపొయ్యే శరణ్యమని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఒక ప్రక్కన ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల మూలంగా బీజేపీ ప్రభుత్వం శాంతిని నెలకొల్పే విధంగా ప్రయత్నం కొనసాగించకుండా దేశంలో నిత్యం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల సరుకుల ధరలను అదుపు చేయకుండా ఆదాని అంబానీ కార్పొరేట్ శక్తుల సంపద పెరగడం కోసం దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టే విధంగా మోడీ విధానాలు కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించు కోవాలని పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీమాబాద్ ఏరియా కార్యదర్శి ఐతం నగేష్, ఎగ్గని మల్లికార్జున్, మాలి సత్యనారాయణ, ఏఐఎఫ్టిఎన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, హమాలీ సంఘం నాయకుడు అదుప యాద గిరి, గార శివరాజు,భూక్య రమేష్, సోమయ్య, సత్యం పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవ ఫ్లెక్సీలు చించివేతపై

# టిఆర్ఎస్ శ్రేణులు నిరసన

**○పరాభవం తప్పదు..బొబ్బ నవతారెడ్డి**





**జనోదయ : శేరిలింగంపల్లి :**

మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ఫ్లెక్సీలను రాజకీయ కక్షతో తొలగించడం దారుణమని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు బొబ్బ నవతారెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సింది పోయి విపక్షాలపై కక్షసాధింపే అధికార పార్టీ ప్రజాప్రతినిధికి ముఖ్యమైందని విమర్శించారు. ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం ఇవ్వ డానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను లోపలికి అనుమతించ కుండా పోలీసులతో అరెస్టు చేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. మహిళా అధికారుల సమక్షంలో మహి ళా నాయకురాళ్లను అరెస్టు చేయడం సిగ్గుచేటని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన ఎమ్మెల్యే గాంధీకి, అధికా రులకు రాబోయే రోజులలో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలిదింది రోజా, రాయల కార్తీక్, పొట్ట నరేందర్ యాదవ్, పర్నంది శ్రీకాంత్, సంగారెడ్డి, సంతోష్ రెడ్డి, షరీనా తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై యుద్ధాన్ని ఆపివేయాలి

**❍భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలి**

**❍ఎస్‌కేయం ఆధ్వర్యంలో అమెరికా, ఇజ్రాయిల్ దిష్టిబొమ్మ దగ్ధం**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ)**

గత 11రోజులుగా నిరాధారమైనటువంటి ఆరోపణలతో ఇరాన్ దేశంపై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపే యాలని భారత అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. సంయుక్త కిసాన్ మోర్చా "ఎస్ కె ఎం" జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం అమెరికా ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను రైతు సంఘాల నాయకులు తగలబెట్టారు. ఈ సందర్భంగా యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న హంతక దాడులను వెంటనే నిలిపివేయాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని మొదలగు నినాదాలు చేశారు. అనంతరం ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు రాచర్ల బాలరాజు ఈసంపల్లి బాబు సోమిడి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడి చేసి మొత్తం ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాయని వారు విమర్శించారు. నిరాధారమైన ఆరోపణలతో ఇరాన్ అధిపతి అయితుల్ల ఖమేని తో పాటు నేటికీ 1000కి పైగా ప్రజలను ఈ దేశాలు చంపివేశాయని వారు అన్నారు. పాఠశాలలు ఆసుపత్రులపై బాంబుల దాడి చేశారని వారు గుర్తు చేశారు. అమెరికా ట్రంప్ ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి ఇలాంటి దారుణాలు చేస్తున్నదని పెట్రో డాలర్ ఆధిపత్య ఆర్థిక నియంత్రణ కోసం కోసమే యుద్ధాలు చేస్తున్నదని వారు ఆరోపించారు. ప్రపంచ శాంతికి శ్రామిక ప్రజలకు అమెరికా అతి పెద్ద శత్రువు అని వారన్నారు. గత ఫిబ్రవరి 6వ తేదీన భారత అమెరికా స్వేచ్ఛ వాణిజ్య మధ్యంతర ఒప్పందం దేశ ప్రజల ప్రయో




జనాలకు అనుకూలంగా కాక కార్పొరేట్ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని దీనివల్ల కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని దేశ ప్రజలు అర్థం చేసుకోవాలని వారు కోరారు. అమెరికా నుండి దిగుమతి చేసుకున్న సరుకులపై సుంఖాలు తగ్గించడం అధిక సంఖ్యలో సబ్సిడీలు ఇవ్వడం వ్యవసాయ ఉత్పత్తులు ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు భారత మార్కెట్లోకి ప్రవేశించడం అనుమతిస్తున్నదని దీనివల్ల ఇది రైతాంగాన్ని మోడీ ప్రభుత్వం దివాలా తీయించడమేనని వారన్నారు. అలాగే నేటి పార్లమెంటు సమావేశాల్లో విద్యుత్ సవరణ బిల్లు విత్తన బిల్లు బీమా రంగం ప్రైవేటీకరణ మొదలగు ప్రజా వ్యతిరేక బిల్లులు మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్నదన్నారు. అమెరికాకు మోడీ ప్రభుత్వ లొంగుబాటుకు వ్యతిరేకంగా పోరాడాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయం కన్వీనర్ సుధమల్ల భాస్కర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జక్కుల తిరుపతి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, మరియు అక్కపెల్లి సుధాకర్, మైదంపాని పెద్దింటి కొమ్మాలు, ఎండి అక్బర్, అప్పనాపురం నరసయ్యలతోపాటు పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతే సమాజానికి భవిష్యత్తు

**మాస్టర్ జీ డిగ్రీ కాలేజీ, పింగిలి డిగ్రీ కాలేజీలో నార్కోటిక్స్, డ్రగ్స్‌పై అవగాహన**

**జనోదయ, హనుమకొండ, మార్చి 10:**



మాస్టర్ జీ డిగ్రీ కాలేజీ, పింగిలి డిగ్రీ కాలేజీలలో నిర్వహించిన నార్కోటిక్స్, డ్రగ్స్‌పై ప్రత్యేక అధికారి గిరిధర్ సదస్సులో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత సమాజానికి భవిష్యత్తు. మీలో ప్రతి ఒక్కరు మంచి లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. ఈ లక్ష్యాలను నాశనం చేసే ఒక పెద్ద ప్రమాదం మారకద్రవ్యాలు (డ్రగ్స్) అని హెచ్చరించారు.డ్రగ్స్ మొదట్లో సరదాగా లేదా ఒత్తిడి తగ్గించుకోవడానికి తీసుకుంటారు అని కొందరు భావిస్తారు.. కానీ ఒక్కసారి అలవాటు పడితే అది శరీరాన్ని, మనసును, కుటుంబాన్ని, భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందన్నారు.. డ్రగ్స్ వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, చదువులో వెనుకబడటం వంటి అనేక సమస్యలు వస్తాయని అంతేకాకుండా డ్రగ్స్ వాడకం చట్ట విరుద్ధం కూడా. డ్రగ్స్‌కు సంబంధించి ఎవరైనా పట్టుబడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు జీవితంలో విజయాన్ని సాధించాలంటే కష్టపడి చదవడం, మంచి లక్ష్యాలు పెట్టుకోవడం, మంచి స్నేహితులను ఎంచుకోవడం చాలా అవసరం అని ఆయన హితవుపలికారు. ఎవరు డ్రగ్స్ తీసుకోవాలని ప్రలోభపెట్టినా ధైర్యంగా "లేదు" అని చెప్పండి. మీ స్నేహితుల్లో లేదా పరిసరాల్లో ఎవరికైనా డ్రగ్స్ అలవాటు ఉందని గమనిస్తే వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వండి. అది వారి జీవితాన్ని కాపాడినట్టే అవుతుందన్నారు.మీరు ఆరోగ్యంగా, మంచి మార్గంలో ముందుకు సాగితేనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే డ్రగ్స్ అనే ప్రమాదం నుండి దూరంగా ఉండండి. మీ కలలను సాధించడానికి కృషి చేయండని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జీ డిగ్రీ కళాశాల చైర్మన్, ప్రిన్సిపల్ అలాగే హనుమకొండ ఏసీపీ నరసింహారావు,సుబేదారి ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, మహేందర్ రెడ్డి, ఫణి, సోనీలు పాల్గొన్నారు.

## ర్యాలపల్లిలో పశువులకు గాలికుంటు టీకాలు



**జనోదయ : గంగాధర మార్చి10:**

ర్యాలపల్లి గ్రామంలో సర్పంచ్ దానే అనసూర్య ఓదెలు ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు (ఖీవీణ) వ్యాధి నివారణ టీకా కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పశువులకు వైద్య సిబ్బంది టీకాలు వేసి రైతులకు పశువుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొజ్జ మానస మహిపాల్ పాల్గొన్నారు. గ్రామంలోని పశుపాలకులు తమ పశువులకు టీకాలు వేయించేందుకు పెద్ద ఎత్తున ముందుకు వచ్చారు. గాలికుంటు వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని సహకరించారు. అధికారులు ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.



# సమర్థవంతమైన పాలనే ప్రభుత్వ లక్ష్యం

- తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి
- ఏప్రిల్‌లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి
- తద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

**జనోదయ, హనుమకొండ, మార్చ్ 10:**

ప్రజలకు పారదర్శకమైన, సమర్థ వంతమైన పాలన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం" ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 "రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ మండల స్థాయి సమీక్ష సమావేశం లో పాల్గొని మంత్రి మాట్లాడారు.

**గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి...**

గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను మంత్రి ఆదేశించారు. గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

**వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి...**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలలో కాకతీయ మెడికల్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.

**ఏప్రిల్ నెలలో మరికొన్ని ఇందిరమ్మ ఇల్లు...**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్న వాటిని త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన కొంతమంది లబ్ధిదారులు ఇంకా మార్కింగ్ చేయించుకోలేదని, వారు వెంటనే మార్కింగ్




చేసుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సర్పంచులు, గృహనిర్మాణ శాఖ ఏఈలు పర్యవేక్షిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఏప్రిల్‌లో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగి బలోపేతం కావాలి...**

2026--27 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరగాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో చదువు మానేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో విద్య ద్వారానే వ్యక్తి ఉన్నత స్థాయికి చేరుకోగలడని తేలిందని పేర్కొన్నారు. విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటిని మరింత బలోపేతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.జిల్లాలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాలకు చెందిన డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. త్వరలో సర్పంచులు, ఉపసర్పంచులకు హెల్మెట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు. అనంతరం ఎల్కతుర్తిలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన జెండర్ రిసోర్స్ భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.సమావేశంలో తహసిల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, పాలక మండలి చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మదినగూడలో వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం



**ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్**

**జనోదయ : శేరిలింగంపల్లి, మార్చి 10**

మియాపూర్, మదినగూడలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో వార్షిక కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముఖ్యఅతిథిగా బాలింగ్ గౌతమ్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లోకక్షేమం కోసం నిర్వహించే అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరు కున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని, భక్తి భావం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**చెర్లపల్లి (ఆర్)లో ఐకేపీ సెంటర్‌కు**

# ప్రభుత్వ భూమి కేటాయించాలి

**ఎమ్మార్వోకు రైతుల వినతి పత్రం**



**జనోదయ గంగాధర,మార్చి 10:**

గంగాధర మండలంలోని చెర్లపల్లి (ఆర్) గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం గ్రామ సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య ఆధ్వర్యంలో రైతులు ఎమ్మార్వో అంబటి రజితకు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి చెందిన సుమారు నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం కేటాయించాలని వారు కోరారు. ప్రస్తుతం ధాన్యం ఆరబెట్టుకోవడానికి రైతులు అద్దె స్థలాలను తీసుకోవాల్సి వస్తోందని తెలిపారు. తక్కువ స్థలంలో ధాన్యం ఆరబెట్టేందుకు ప్రతిసారి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తమ సమస్యను ఎమ్మార్వోకు వివరించారు. దీనిపై ఎమ్మార్వో రజిత సానుకూలంగా స్పందించినట్లు రైతులు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరెళ్ల అయిలయ్య,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# విద్యా సంస్కరణల అలజడి

- కమిటీలు మూడు
- తలో మాట - తలో తీరు
- అంతా గందరగోళం

**విద్యను** కొత్తపుంతలు తొక్కించాలని ఆకునూరి మురళి నేతృత్వంలో విద్యా కమిషన్ ఏర్పాటు ఒకవైపు జరుగగా, తెలంగాణ నూతన విద్యా విధానం పేరిట మరో కమిటీ ఏర్పాటయింది. దీనిలోని ఒక ఉప కమిటీ ఆకునూరి మురళి బాధ్యులు. ఇక అంతకుముందే రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో సంస్కరణలకు మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా, సీతక్క పొన్నం ప్రభాకర్‌లు సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించింది. వీటన్నిటి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టుగా కనిపించింది. ఆకునూరి మురళి కమిషన్ మినహా మిగతా రెండు కమిటీలు ఎలాంటి కసరత్తు చేసిన దాఖలాలు లేవు. ఆకునూరి మురళి కమిషన్ సేకరించిన సమాచారానికి ఇచ్చిన ప్రతిపాదనలకి పొంతన లేదు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా అయోమయ పరిస్థితి నెలకొన్నది.

ఇక కేశవరావు కమిటీలో సభ్యులుగా ఉన్న ఆచార్య బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా ఉన్నారు. వారు ఇటీవల జాతీయ నూతన విద్యావిధానం 2020ని యధాతథంగా అమలు చేయబోతున్నట్లుగా ఒక పత్రిక ప్రకటన వచ్చింది. మరి అలాంటప్పుడు కమిటీలు ఏర్పాటు వెనుక మతలబు ఏంటో అర్థం కాదు. మరొక సభ్యుడుగా ఉన్న కడియం శ్రీహరి సీన్‌లో ఎక్కడ కనపడలేదు. ఆకునూరి మురళి ఇచ్చిన నివేదికలోని అభ్యంతరాలను ప్రస్తావిస్తూ కేశవరావు అది సరైనది కాదని, ఇలాంటి నివేదికలు ప్రభుత్వం వద్ద 12 ఉన్నాయని, అత్యుత్తమమైన దాన్ని అంతిమంగా ప్రకటిస్తామని, ఆందోళన చెందవద్దని తేల్చి చెప్పారు. అయితే మిగతా 11 నివేదికలు ఎప్పుడు బహిర్గతమవుతాయి? అసలు అవుతాయా లేదా? నిజానికి ఉన్నాయా లేదా? ఈ సంస్కరణల అమలుకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? ఉంటే విద్యా సంవత్సరం ముగింపులో ఉన్నాం కదా! సెలవుల్లో పూర్తి మార్పు చేర్పులు జరిగి రాబోయే నూతన విద్యా సంవత్సరం నూతన విద్యా విధానం అమల్లోకి వస్తుందని విద్యాలోకం ఎదురుచూస్తున్నది.

ఇదిలా ఉండగా వివిధ కులాల మతాల రెసిడెన్షియల్స్‌ను ఇంటిగ్రేట్ చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే పాఠశాలకు 200 కోట్ల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లకు 55 పాఠశాలలకు గాను 1100 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. మరోవైపు ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించి వాటి సంఖ్యను పెంచబోతున్నది. మరోవైపు మండలానికి నాలుగు పాఠశాలలు ఉంటే పర్యవేక్షణ బాగుంటుందని, ఒక సీఈవో ఉంటే సరిపోతుందని ఒకరు, ప్రస్తుత పాఠశాలలను ఎత్తివేయం అని మరొకరు, ప్రతి గ్రామంలో 22 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏడు గదులతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యాలయాలను ఏర్పాటు చేసి తీరుతామని ఇంకొకరు ఎవరికి వారుగా వ్యాఖ్యానించడం, విద్యా శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి గారు ఈ గందరగోళంపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది.


రూపాయలు 35,920 కోట్లతో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్లలో కనీసం 1500 - 2000 మంది విద్యార్థులు ఉండాలన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలోని 600 మండలాలలో ఏ కొద్దీ మండలాలు మినహా ఏ మండలంలో కూడా 2000 మంది ప్రభుత్వ విద్యను అందుకోవడానికి రావడం లేదు. కమిషన్ చెప్తున్న మేరకు ఆరుట్ల అనుభవం మేరకు విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేసి చేయడమంటే, మబ్బును చూసి ముంత ఒలకబోయడమే. అవివేకం కూడా. కాబట్టి ప్రస్తుత సంస్కరణలు, పాలసీ ప్రస్తుతం సర్కార్ విద్య మీద ఆధారపడిన వారిని ఉద్దేశించి మాత్రమే ఉండాలి. ఎందుకంటే ప్రస్తుత ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలు పాటించడం లేదని, రాష్ట్ర పాఠ్యప్రణాళికలు అమలు చేయడం లేదని, మౌలిక వసతులు ఉత్తర్వుల మేరకు లేవని, సుశిక్షితులైన ఉపాధ్యాయ సిబ్బంది లేదని, వారి జీతభత్యాలు ఉత్తర్వుల మేరకు లేవని తెలిసినా అటు ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదు. విద్యా కమిషన్ అలాంటి పాఠశాలల ఊసెత్తలేదు. వాటి నియంత్రణ మార్గాలను ఉటంకించలేదు. అంటే ఆయా పాఠశాలలను యధాతథంగా, ఇష్టరాజ్యంగా కొనసాగించాలన్నదే విద్యా కమిషన్ అభిమతంగా మనకు కనబడుతున్నది. కనుక అక్కడ నుండి కమిషన్ పేర్కొన్న ఇంటిగ్రేటెడ్‌కు గానీ, పబ్లిక్ సూళ్ళకు గానీ విద్యార్థులు రారని, రాకూడదని నిర్ణయానికి వచ్చినట్టున్నారు. కనుక కమిషన్ పేర్కొన్న ప్రైవేటు మినహా వివిధ యాజమాన్యాలను ఒక్క గొడుగు కిందికి తేవడం, లేదా సర్కారీ విద్యను నమ్ముకున్న లేదా ఆధారపడిన వారి కోసం మాత్రమే ప్రణాళికలు వేయడం శ్రేయస్కరం.

1100 కోట్లు కేటాయించిన యంగ్ ఇండియా స్కూళ్లు అయినా, 35920 కోట్లు కేటాయించవలసిన తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు అయినా అనాదిగా ప్రభుత్వ విద్యకు గ్రామీణ ప్రాంతాల్లో ఏకైక దిక్కుగా ఉన్న స్థానిక సంస్థల పాఠశాలలకు గండి కొట్టడమే అవుతుంది. అంటే వాటిని మూసివేయాలనే కుట్ర ఇక్కడ స్పష్టంగా దాగి ఉన్నది.

మంచి చేయాలనుకుంటే ప్రస్తుతం ఉన్న పాఠశాలలను మాత్రమే అప్ గ్రేడ్ చేయాలి. ఒకే గ్రామ పంచాయితీ పరిధిలోని, ఒకే ప్రాంగణంలోని బడులను విలీనం చేయాలి. జీరో స్కూళ్ళు, 20 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలను హేతుబద్ధీకరణ చేయడం ద్వారా టీచర్ల నిష్పత్తిని 1:15 లేదా 1:10 కి తగ్గించి నాణ్యమైన విద్య కోసం ప్రయత్నించవచ్చు. అలా మూసివేసిన పాఠశాలలను ఎప్పటికైనా పురుద్ధరించుకునే వెసులుబాటు ఉండాలి. ప్రభుత్వం ప్రస్తుత గందరగోళంపై స్పష్టత ఇవ్వకపోతే ఈ అనిశ్చితి ఇలాగే కొనసాగి, అయోమయానికి గురయ్యే ప్రజలు ప్రైవేటు వైపుగా వెళ్లే ప్రమాదం ఉన్నది. కమిషన్ ప్రస్తుత నివేదికను డ్రాఫ్ట్‌గా మాత్రమే పరిగణించి సమాజ డిమాండ్లకు అనుగుణంగా మార్పులు చేయాల్సిన బాధ్యతను తీసుకోవాలి. తద్వారా కమీషన్ ఏర్పాటైన తొలినాళ్లలో కమిషన్ పై, కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి పై ఉన్న విశ్వసనీయతను తిరిగి పొందాలి. జాతీయ నూతన విద్యావిధానం మీద ఇలాగే విమర్శలు రావడం, ఆ పాలసీ నేటివరకు ఎక్కడ అమలుకు నోచుకోకపోవడం అనే దానిని గమనంలోకి తీసుకుంటే ఈ పాలసీ ఎలా వృథాగా పోయే ప్రమాదం ఉన్నది. తెలంగాణ స్వపరిపాలన ఏర్పాటైన నుండి అస్తిత్వ విద్యా సంస్కరణల కోసం సమాజం ఎదురుచూస్తున్నది. కనుక భేషజాలకు పోకుండా మళ్ళీ అందరితో సంప్రదించి, వారి వారి అభ్యంతరాలను, ఆలోచనలు క్రోడీకరించి మెరుగైన పాలసీ చేయవలసిన ఆవశ్యకత నేటి పరిస్థితుల్లో తప్పక కనిపిస్తున్నది. ఏం జరుగుతుందో చూడవలసిందే.



**విద్యను** కొత్తపుంతలు తొక్కించాలని ఆకునూరి మురళి నేతృత్వంలో వి ద్యా కమిషన్ ఏర్పాటు ఒకవైపు జరుగగా, తెలంగాణ నూతన విద్యా విధానం పేరిట మరో కమిటీ ఏర్పా టయింది. దీనిలోని ఒక ఉప కమి టీ ఆకునూరి మురళి బాధ్యులు. ఇక అంతకుముందే రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో సంస్కరణలకు మంత్రి శ్రీధర్ బాబు చైర్మన్‌గా, సీతక్క పొన్నం ప్రభాకర్‌లు సభ్యులుగా మ ంత్రివర్గ ఉప సంఘాన్ని నియమిం చింది. వీటన్నిటి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్టుగా కనిపించింది. ఆకునూరి మురళి కమిషన్ మి నహా మిగతా రెండు కమిటీలు ఎలాంటి కసరత్తు చేసిన దాఖ లా లు లేవు.



**దాసరి శ్రీధర్**
LFLHM
MPPS Eradapally
Mandal: Shankarapatnam

## మండల మున్నూరు కాపు కార్యవర్గం ఎన్నిక

**జనోదయ : ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల మున్నూరు కాపు కార్య వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు బొప్ప నర్సయ్య తెలిపారు. ఉపాధ్యక్షులుగా కుక్కల దేవేందర్, మెంగని శ్రీని వాస్ ప్రధాన కార్యదర్శి తోట ధర్మేందర్, కోశాధికారి ఆది లక్ష్మణ్



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి మెంగని మనోహర్, నాయకులు మెంగని రాజు శీలం స్వామి, మల్లేశం, శ్రీధర్ రాజు, ఎల్లం, శ్రీనివాస్, రాములు, సుధాకర్, శంకర్, సత్యం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

**జనోదయ : వేములవాడ**

సామాజిక సంఘసంస్కర్త, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 129 వ వర్ధంతి కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని న్యూ అర్బన్ కాలని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్ర ఫోటోకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో



పాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహిళలు, దళితులు, శూద్రులు చదువు పొందకూడదనే కఠినమైన సామాజిక ఆంక్షలు ఉన్న కాలంలో వాటన్నింటిని సావిత్రిబాయి పూలే చేదించి విద్య మాత్రమే విముక్తికి మార్గమని నిరూపించిన ధైర్య శాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు దుర్శెట్టి లక్ష్మీ నారాయణ, దాసరి సుజాత, అంగన్ వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో 10వ విడత మొబైల్ ఫోన్ల పంపిణీ

### 1,016 ఫోన్లు బాధితులకు అందజేసిన సైబరాబాద్ సీపీ డాక్టర్ రమేష్

**జనోదయ : శేరిలింగంపల్లి మార్చి 10 :**

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల 10వ విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన మొత్తం 1,016 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి యజమానులకు తిరిగి అందజేశారు. వీటి మొత్తం విలువ సుమారు రు. 3,04,80,000. రికవరీలో భాగంగా సీసీఎస్ శంషాబాద్ 265, సీసీఎస్ శేరిలింగంపల్లి 255, సీసీఎస్ కుత్బుల్లాపూర్ 181, సీసీఎస్ కూకట్పల్లి 160, సీసీఎస్ రాజేంద్రనగర్ 155 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా పోయిన ఫోన్లను సులభంగా ట్రాక్ చేసి యజమానులకు తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి పథకాలు, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్రాక్డౌన్" ద్వారా సైబర్ నేరగాళ్లకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి మాట్లాడుతూ.. ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డును బ్లాక్ చేయించడంతో పాటు బ్యాంక్ ఖాతాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు బలమైన పాస్‌వర్డ్‌లు లేదా బయోమెట్రిక్ లాక్స్ ఉపయోగించాలని సూచించారు. సైబర్ క్రైమ్ డీసీపీ టి.సాయి మనోహర్ మాట్లాడుతూ..ఫోన్లు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే యూపీఐ ద్వారా ఖాతాల నుండి డబ్బులు ఉపసంహరించుకునే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో గతంలో ఫ్రీజ్ చేసిన ఖాతాలను పరిశీలించి, సైబర్ నేరాలకు సంబంధం లేని 103 బ్యాంక్ ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేసినట్లు వెల్లడించారు. ఫోన్లు తిరిగి అందుకోవడంతో పలువురు బాధితులు సైబరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ ఎ.ముత్యంరెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి.సాయి మనోహర్, క్రైమ్స్ ఏసీపీ వై.నాగేశ్వర్ రావు,ఇన్స్పెక్టర్లు బి.భూపాల్ గౌడ్, కె.రవికుమార్, పి.దాలినాయుడు, ఎ.రవికుమార్, పి.రాజేష్, ఐటి ఇన్స్‌పెక్టర్ నరసింహ పాల్గొన్నారు.




---

**మడికొండలోని** చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఎత్తివేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.గ్రేటర్ వరంగల్‌లోని 64వ డివిజన్ మడికొండలోని చెత్త డంపింగ్ యార్డును వెంటనే ఎత్తివేయాలని స్థానిక ప్రజలు రాజకీయాలకు అతీతంగా మడి కొండ చౌరస్తాలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా చెత్త డంపింగ్ యార్డ్ వల్ల తాము అష్ట కష్టాలు పడుతున్నా ఎవరికి పట్టడం లేదని, ఎన్ని ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# "మడికొండలోని డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలి

### లేదంటే తెలంగాణ తరహాలో ఉద్యమం

### మడికొండ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు

### ఒంటిపై డీజిల్ పోసుకొని యువకుడి ఆత్మహత్యాయత్నం

**జనోదయ, హనుమకొండ, మార్చి 10:**

మడికొండలోని చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఎత్తివేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.గ్రేటర్ వరంగల్‌లోని 64వ డివిజన్ మడికొండలోని చెత్త డంపింగ్ యార్డును వెంటనే ఎత్తివేయాలని స్థానిక ప్రజలు రాజకీయాలకు అతీతంగా మడికొండ చౌరస్తాలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా చెత్త డంపింగ్ యార్డ్ వల్ల తాము అష్ట కష్టాలు పడుతున్నా ఎవరికి పట్టడం లేదని, ఎన్ని ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్ వరంగల్‌లోని 66 డివిజన్ల చెత్త కంపు మేమే భరించాలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డంపింగ్ యార్డ్ ను ఎత్తివేసి మా ప్రాణాలను కాపాడండి అని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కాలయాపన చేస్తున్నారే కానీ డంపింగ్ సమస్యను పరిష్కరించడం లేదని విమర్శించారు. సీఎం ఇచ్చిన హామీ సైతం అమలుకు నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట చెత్త వాహనాలు ఇక్కడికి రాకుండా ఆపి డంపింగ్ యార్డ్‌ను వీలైనంత త్వరలో ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మడికొండను ప్రభుత్వం ఓటు బ్యాంకుగాను, పన్నులు కట్టించుకునేందుకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రిలే నిరాహార దీక్షలను శాంతియుతంగా నిర్వహిస్తున్నామని, సమస్యకు ప్రత్యామ్నాయం కానీ, పరిష్కార మార్గం చూపని ఎడల రాజకీయ నాయకుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. రాబోయే రోజుల లో తెలంగాణ ఉద్యమం తరహాలో ఉద్యమిస్తామని, మూడు నెలలలో జరగబోయే గ్రేటర్ ఎన్నికలను బహిష్కరించడమే కాకుండా ఎన్నిక లలో కార్పొరేటర్ పదవికి నామి నేషన్ కూడా వేయకుండా అడ్డు కుంటామని హెచ్చరించారు.




**దీక్షా శిబిరం వద్ద టెన్షన్...**

**యువకుడి ఆత్మహత్యాయత్నం...**

రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద పండుగ రాజ్‌కుమార్ అనే యువకుడు అకస్మాత్తుగా ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మ హత్యయత్నానికి ఉపక్రమించాడు. గమనించిన స్థాని కులు వెంటనే అతనిని నిలువరించి వాటర్ క్యాన్లతో నీటి ని తీసుకువచ్చి అతనిపై కుమ్మరించి శిబిరం వద్ద నుండి తీసుకువెళ్లారు.



# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు

కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని 'గోదావరి పుష్కరాలు-2027' క్యాబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. 'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా... మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సబ్ కమిటీ తొలి సమావేశంలో సభ్యులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.



**2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది..**
**2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాల నిర్వహణ**
**8 కోట్ల మంది తరలివస్తారని అంచనా**
**ప్రముఖ ఆలయాలను అనుసంధానిస్తూ పుష్కరాలకు 96 ప్రాంతాల ఎంపిక**
**'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా పనులు**
**ఈ నెల చివరినాటికి డీపీఆర్‌లు పూర్తి**
**పుష్కరాల క్యాబినెట్ సబ్‌కమిటీ తొలి సమావేశంలో వెల్లడించిన మంత్రులు**

**హైదరాబాద్, మార్చి 10 :** కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని 'గోదావరి పుష్కరాలు-2027' క్యాబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. 'తెలంగాణ బ్రాండ్' మార్మోగేలా... మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన సబ్ కమిటీ తొలి సమావేశంలో సభ్యులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారుడు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. పుష్కరాల నిర్వహణ తేదీలు, సంబంధిత శాఖల సన్నద్ధత, భవిష్యత్తు కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సరస్వతీ పుష్కరాలు, సమ్మక్క సారక్క జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిందన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే గోదావరి పుష్కరాలనూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు ఆది పుష్కరాలు, 2028 జూలై 13 నుంచి 24 వరకు అంత్య పుష్కరాలను నిర్వహించాలని పండితులు నిర్ణయించారన్నారు. సుమారు 8 కోట్ల మంది భక్తులు ఈ పుష్కరాలకు వచ్చే అవకాశముందని, గోదావరి ప్రవహించే జిల్లాల్లో ప్రముఖ దేవాలయాలను అనుసంధానిస్తూ 96 ప్రాంతాలను పుష్కరాల కోసం ఎంపిక చేశామని తెలిపారు. ఆయా చోట్ల ఘాట్లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర, జిల్లా ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీలైనంత వేగంగా పనుల్ని ప్రారంభించాలని, ఈ నెల చివరి నాటికి డీపీఆర్ పూర్తి చేయాలని నిర్దేశించుకున్నామని తెలిపారు. తొలి దశలో రద్దీ అధికంగా ఉండే 9 ప్రాంతాలను 'టైర్-1' కింద ఎంపిక చేశామన్నారు. పుష్కరాల నిర్వహణకు స్పెషల్ ఆఫీసర్, శాఖల వారీగా నోడల్ అధికారులను నియమిస్తామని తెలిపారు.

### బాసర నుంచి భద్రాచలం వరకు సర్క్యూట్..

గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని అన్ని ప్రధాన ఆలయాలు, పురాతన ఆలయాల్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులను మంత్రులు ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసేలా సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, అభివృద్ధికి నిధుల అవసరాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. బాసర, భద్రాచలం, కొండగట్టు వంటి ప్రసిద్ధ క్షేత్రాలు, ఇతర ప్రముఖ దేవాలయాలకు సౌకర్యవంతమైన రోడ్ల కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధాన రహదారుతో ఆలయాలను అనుసంధానం చేస్తూ ఒకేసారి సమగ్ర ప్రణాళిక అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**-రంజాన్ తోఫా పంపిణీ -**
**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, మంత్రి గడ్డం వివేకానంద-**

**జనోదయ : మందమర్రి మార్చి 10:**



రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివే కానంద అన్నారు. మంగళవారం పట్టణం లోని ఆస్రా మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగు, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గానికి 750 తోఫా కిట్లు రాగా మండలానికి 112 కేటాయించడం జరిగిందని తెలి పారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో మైనారిటీ షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పట్టణం లోని 19 వ వార్డులో గల ఖబరస్థాన్ కు ప్రహరీగోడ నిర్మాణానికి 15 లక్షల రూపా యలు మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణానికి గల సమస్యలను త్వరలోనే పరిష్కరించి నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్ర మాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వ యంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాలు, మున్సి పాలిటీలలో పారిశుధ్యం, త్రాగు నీరు, ప్రభుత్వ కార్యా లయా లలో పెండింగ్ పైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతి నిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించ డం జరుగు తుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకా శాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగు తుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో ఎ టి సి ఏర్పాటు కొరకు భూమి మంజూరు చేయడం జరిగిందని, త్వరలో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎ టి సి లలో వృత్తి విద్యలో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉంటాయని, జిల్లా లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



**జనోదయ, గోదావరిఖని, మార్చ్ 10:**

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ అర్.జి.1 ఏరియా ఆధ్వర్యంలో జియం కార్యాలయం నందు జరిగిన కార్యాక్రమానికి కె. చంద్రశేఖర్ యస్.ఓ.టు జియం ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడము జరిగింది. ఈ సందర్భంగా యస్.ఓ.టు జియం మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణిగా సావిత్రి భాయి పులే ఆశయాలను కొనసాగించాలన్నారు ఈ కార్యక్రమంలో డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎకౌంట్ ఆఫీసర్ మోహన్ రావు, సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి వి.దేవచారి ఫిట్ సెక్రటరి పల్లె అంజయ్య, , పర్సనల్ మేనేజర్, అధికారులు సౌమ్య, రాజన్న, వేణు, శ్రావణ్ కుమార్, హనుమంతరావు జియం కార్యలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.